# ఏకపక్షంగా విద్యుత్తు ఉద్యోగుల కేటాయింపు

**ఈనాడు, అమరావతి:** ఐచ్ఛికాలతో సంబంధం లేకుండా 1,157 మంది విద్యుత్తు ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడం ఏకపక్ష చర్య అని ఏపీ ఎస్ఈబీ సహాయ ఇంజినీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. లక్ష్మణరావు అన్నారు. ఈ అధికారం సబ్‌కమిటీ సభ్యుడికి లేదని పేర్కొన్నారు. దీనిపై జస్టిస్ ధర్మాధికారి కమిటీకి ఈ మెయిల్ ద్వారా లేఖ పంపడంతోపాటు ట్రాన్స్‌కో సీఎండీ శ్రీకాంత్‌కు కూడా అందించామన్నారు. శుక్రవారం విజయవాడ వస్తున్న జస్టిస్ ధర్మాధికారిని కలిసి సమస్యను వివరిస్తామని తెలిపారు.

Scanned by CamScanner